నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
5 | నిజామాబాద్ శుక్రవారం 3 మే 2024 | ADILABAD NIRMAL

బీఆర్ఎస్‌లోకి బీజేపీ నాయకుడు

బీఆర్ఎస్ పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న నాయకులు

దిలావర్‌పూర్, మే 2 : న్యూ లోలం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, తుడుందెబ్బ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకగారి నర్సయ్య(జాన్ సత్య) బీఆర్ఎస్ పార్టీలో చేరాడు. ఆయనకు పార్టీ సమన్వయ సభ్యుడు రాంకిషన్‌రెడ్డి, ఇతర నాయకులు కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించినారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మల్ నియోజకవర్గ సమన్వయ సభ్యులు రాంకిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. వృద్ధులు, రైతులు, వితంతువులు కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజే పీ పార్టీలను ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సుభాష్‌రావు, బీఆర్ఎస్ మండల నాయకులు చిన్నారెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాథోడ్ అశోక్, సుదన్ ఉన్నారు.

ఉద్యోగులకు నోటీసులు

నిర్మల్ టౌన్, మే 2 : రెండో విడుత ఎన్నికల శిక్షణలో భాగంగా ఇప్పటివరకు పీవో, ఏపీవోలకు జరిగిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి 75 మంది ఉద్యోగులు గైరాజరయ్యారు. వీరికి ఆర్‌డీవో, సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారుల ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 1న ముథోల్ నియోజకవర్గంలోని ట్రిపుల్ ఐటీ బాసరలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి 25 మంది, నిర్మల్ నియోజకవర్గంలోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణకు ఇద్దరు, ఖానాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణకు ఏడుగురు చొప్పున మొత్తం 34 మంది గైరాజరయ్యారు. మే 2న ముథోల్ నియోజకవర్గంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి 26 మంది, నిర్మల్ నియోజకవర్గంలో 8 మంది, ఖానాపూర్ నియోజకవర్గంలో ఏడుగురు చొప్పున మొత్తం 41 మంది గైరాజరయ్యారు. మొత్తం 75 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు వివరణ ఇవ్వాలని, రేపు జరిగే శిక్షణ కార్యక్రమానికి ఆయా నియోజకవర్గాల పరిధిలో వారికి కేటాయించిన కేంద్రాల్లో హాజరుకావాలని, లేనియెడల ఎన్నికల నిబంధనల ప్రకారం శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

పోలింగ్ శాతం పెంపుపై నజర్

- పకడ్బందీగా ఓటర్ స్లిప్‌ల పంపిణీ
- ఓటు వినియోగంపై అవగాహన


ఆదిలాబాద్ పట్టణంలో ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, మే 2(నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి ఏడు అసెంబ్లీ స్థానాల్లో కలిపి 16,50,175 మంది ఓటర్లు ఉన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి చర్యలు చేపట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 2,111 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. ప్రజలు ఓటు వేసేందుకు రవాణా పరమైన ఇబ్బందులు పడకుండా అధికారులు వీటి సంఖ్యను పెంచారు. ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. జిల్లా అధికారుల సూచనల మేరకు ఎన్నికల సంఘం పార్లమెంట్ పరిధిలో కొత్తగా 86 కేంద్రాలను ఏర్పాటు చేయడంతో కేంద్రాల సంఖ్య 2,197కు పెరిగింది. ఎండల తీవ్రత నేపథ్యంలో కేంద్రాలు దగ్గరగా ఏర్పాటు చేస్తే.. ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

పకడ్బందీగా ఓటర్ స్లిప్‌ల పంపిణీ

ప్రజలు పూర్తిస్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 71.35 పోలింగ్ శాతం నమోదైంది. గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లను చైతన్యం చేస్తున్నారు. ఓటు ఆవశ్యకతను వివరిస్తూ పోలింగ్ రోజు అందరూ ఓటు వేయాలని కోరుతున్నారు. జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో ఓటర్ స్లిప్‌ల పంపిణీ పకడ్బందీగా చేపట్టారు. బీఎల్‌వోలు తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల ఇంటింటికీ తిరుగుతూ పోలింగ్ స్లిప్‌లు పంపిణీ చేస్తున్నారు. తమకు అందినట్లు ఓటరు జాబితాలో సంతకాలు తీసుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్లిప్‌ల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులు, సిబ్బంది, బీఎల్‌వోలకు సలహాలు, సూచనలు అందజేస్తూ, ఆయన స్వయంగా పంపిణీ చేస్తున్నారు. ఓటర్ల ఇంటికి వెళ్లి పోలింగ్ రోజు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నారు.

దేవుడి పేరిట రాజకీయం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి జోగు రామన్న

- ప్రజలను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మోసం చేస్తున్నాయి..
- బడే భాయ్.. చోటే భాయ్ మాటలు నమ్మవద్దు..
- బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, మే 2 : దేవుడి పేరిట బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని, బడే భాయ్(మోదీ), చోటే భాయ్(రేవంత్ రెడ్డి) మాయమాటలను ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదిలాబాద్ నియోజకవర్గంలోని జైనథ్ మండల ముఖ్యనాయకులు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కేసీఆర్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలు, కౌలు రైతులతోపాటు రైతాంగాన్ని మోదీ, రేవంత్‌రెడ్డిలు మాయమాటలతో మోసం చేస్తున్నారన్నారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస్ వ్యక్తిగత వైఖరితో ఆదిలాబాద్ ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రశ్నించే గొంతుగా సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సక్కు మాట్లాడుతూ.. జిల్లా పర్యటనకు వచ్చిన మోదీ జిల్లా ప్రజల మనోభావాలను దెబ్బతీశారన్నారు. సీసీఐ ఫ్యాక్టరీ, ఆర్మూర్ రైల్వేలైన్, టెక్స్‌టైల్‌పార్క్, ఎయిర్ ఫోర్స్ వంటి అంశాలపై హామీ ఇవ్వకుండా వెనుతిరిగారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకగా నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కెట్టి గోవర్ధన్, నాయకులు లింగారెడ్డి, రోకండ్ల రమేశ్, నారాయణ, దాసరి రామేశ్, జోగు మహేందర్, విజయ్, పెందూరి దేవన్న, ఊషన్న, పరమేశ్వర్, మహిళ సంఘం అధ్యక్షురాలు నరసమ్మ పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

అబద్ధాల కాంగ్రెస్

- అమలుకు నోచుకోని హామీలతో హస్తం పార్టీ గద్దెనెక్కింది..
- ఆదిలాబాద్ సభలో సమస్యలపై స్పందించని మోదీ
- బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

ఉట్నూర్, మే 2 : అమలకు నోచుకోని అబద్ధాల హామీలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల కార్యకర్తల సమావేశంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, జిల్లా అధ్యక్షుడు జోగు రామన్నతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సక్కు మాట్లాడుతూ.. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేయలేదన్నారు. ఇటీవల మోదీ ఆదిలాబాద్‌కు వచ్చినప్పుడు సమస్యలపై ఏం మాట్లాడలేదన్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయం, రైల్వేలైన్ ఏర్పాటు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసింది కేసీఆరే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జైవంత్‌రావు, జడ్పీటీసీ చారులత, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం, నాయకులు యునిస్ అక్బాని, పుర్క బాపూరావు, పుష్పారాణి, పెందూర్ ప్రభాకర్, సలీం, కాటం రమేశ్, సోఫియాన్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

హాజ్ యాత్రికులకు టీకా

మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన డీఎంహెచ్‌వో, డీఐవోలు

ఎదులాపురం, మే 2 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎస్జీవోస్ భవనంలో హాజ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం యాత్రకు వెళ్లే వారికి టీకాతోపాటు హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ క్యాంపును డీఎంహెచ్ నరేందర్ రాథోడ్ ప్రారంభించి మాట్లాడారు. హాజ్ యాత్రకు వెళ్లేవారు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జిల్లా నుంచి 63 మంది వెళ్తున్నారన్నారు. వారికి జిల్లా వైద్య శాఖ తరపున వ్యాక్సినేషన్ వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శ్రీనివాస్, హాజ్ సొసైటీ అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ తవక్కాల్, సభ్యులు మహ్మద్ అసిఫ్, వైద్యులు పాల్గొన్నారు.

నేడు నిర్మల్‌లో..

నిర్మల్ అర్బన్, మే 2 : హాజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు శుక్రవారం టీకా వేస్తున్నామని ఖాదిముల్ హుజ్జల్ సొసైటీ సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మొదటి అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు వేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి..

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రేగుంట కేశవరమ్

- రేవంత్‌రెడ్డి మాదిగలను రాజకీయంగా సమాధి చేస్తున్నారు..
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రేగుంట కేశవరమ్ మాదిగ
- రేపు ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన దీక్ష

ఎదులాపురం, మే 2 : కాంగ్రెస్ పార్టీని ఓటుతో చిత్తుగా ఓడించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రేగుంట కేశవరమ్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాల్లో మూడు ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి, వరంగల్, నాగర్‌కర్నూల్‌లో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వకుండా రాజకీయంగా అణిచి వేసేందుకు కుట్ర పన్నుతున్నాడని ఆరోపించారు. మూడు లోక్‌సభ స్థానాలను ఒకే సామాజిక వర్గానికి టికెట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అన్నారు. రేవంత్‌రెడ్డి 80 లక్షల మంది మాదిగలను రాజకీయంగా సమాధి చేయలని చూస్తున్నాడని ఆరోపించారు. ఈనెల 4వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీపై నిరసనగా వేలాది మందితో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిరసన దీక్ష చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు బాలే రావు నందకుమార్, కామ్లే బాలాజీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్, సభ్యులు శ్రీను, సుభాష్, పిట్టల సత్యనారాయణ, బిక్క మురళీకృష్ణ, సిరిసిల్ల భూమయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ యాక్టు అమలు

నిర్మల్ అర్బన్, మే 2 : నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా నిర్మల్ జిల్లా అంతట ఈనెల 31 వరకు 30 పోలీస్ యాక్టును అమలు చేస్తున్నామని ఎస్పీ జానకి షర్మిల ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ యాక్టు అమలులో ఉన్నందున డీఎస్పీ, ఇతర ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, మీటింగ్‌లను నిర్వహించరాదని, మారణాయుధాలను కలిగి ఉండవద్దని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రచార హోరు

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో జోరుగా క్యాంపెయిన్

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థితోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. గడప గడపకూ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. తెలంగాణ దశం, గళం పార్లమెంట్‌లో ఆదిలాబాద్ జిల్లా వాణి వినబడాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు.

ఎదులాపురం, మే 2 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు అజయ్, నాయకులు ఆష్రఫ్, సాజీదొద్దీన్, కోవ రవి, సంజయ్, భరత్, రామ్‌కుమార్, పండ్ల శ్రీను, అశోక్‌స్వామి, దమ్మపాల్, సలీం, మిష్ణు, పర్వీన్ ఉన్నారు.

కుంటాల, మే 2 : మండల కేంద్రంలోని విజయసాయి పాఠశాలలో ఉమ్మడి కుంటాల మండలానికి చెందిన బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ ముథోల్ నియోజకవర్గ పార్టీ సమన్వయ కమిటీ సభ్యురాలు పడకంటి రమాదేవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దశరథ్, మైనార్టీ మండల కన్వీనర్ ఖదీర్, పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వ్యవసాయ సొసైటీ మాజీ చైర్మన్ కుమ్మరి భాస్కర్, అందకూర్ మాజీ సర్పంచ్ దాసరి కిషన్, బక్కి భోజన్న, ఏముల నరేశ్, రజనీకాంత్, శివాజీ, చౌహాన్ రాజు తదితరులున్నారు.

లోకేశ్వరం, మే 2 : కనకాపూర్, అబ్దుల్లాపూర్, జోహర్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇందులో ముథోల్ నియోజకవర్గ కమిటీ సభ్యులు లోలం శ్యాంసుందర్, మాజీ సర్పంచ్ దిగంబర్, మాజీ ఎంపీటీసీ భోజరాం, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, ఉప సర్పంచ్ ముస్తఫా, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్ ప్రకాశ్, సాయరెడ్డి, సంజీవ్, భోజారెడ్డి, చింటు మహేశ్, నందు పటేల్ పాల్గొన్నారు.

తాంసి, మే 2 : పొన్నారి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, తుమ్మల రమేశ్, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, నాయకులు అశోక్, లక్ష్మీపతి, నాగ రెడ్డి, మల్లయ్య, మహేందర్ పాల్గొన్నారు.

తాంసి(తలమడుగు), మే 2 : ఉమ్రి గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగి రాంకిషన్, రమాకాంత్, స్వామి నారాయణ పాల్గొన్నారు.

ఇచ్చోడ, మే 2 : ముక్రా(బీ)లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. తెలంగాణ దశం, గళం పార్లమెంట్‌లో ఆదిలాబాద్ జిల్లా వాణి వినబడాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. అలాగే సిరికొండ మండలం రాజంపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగ్, గాడ్గె సుభాష్, మహమూద్, మహేందర్ రెడ్డి, సాబీర్, మతిన్, శంకర్, మారుతి, సలీం, నజీర్, ప్రహ్లాద్, పెంటన్న, చందు, రాజన్న, ఇక్బాల్ పాల్గొన్నారు.

దస్తురాబాద్, మే 2 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో మండల ఇన్‌చార్జి, పెంబి జడ్పీటీసీ భూక్యా జానుబాయి సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దీశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, అధ్యక్షురాలు జయలక్ష్మి, గ్రామాల అధ్యక్షులు ఎండపెల్లి గంగన్న, మర్రిపెల్లి విజయ్, శంకర్, గంగుల్ నాయక్, నాయకులు దుర్గం రాజలింగం, ఒడిసె మాణిక్ రావు, బొమ్మెన గోపి, చించోలి రాములు, దాసరి సుధాకర్, రామకృష్ణ, నర్సయ్య, వెంకటేశ్, అల్తాటి రాజేందర్, వంగాల సాయి, రామన్న పాల్గొన్నారు.

ఖానాపూర్, మే 2 : ఖానాపూర్ పట్టణంలోని 7, 8వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలాధ్యక్షుడు రాజు, రాజగంగన్న, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖలీల్, ఖానాపూర్ పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుభీర్, మే, 2 : గొడిసెరా, సాంగ్వి, చొండి గ్రామాల్లో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్ కొమ్రేవార్, మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నిల అనిల్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మోహియొద్దీన్ పాల్గొన్నారు.

భీంపూర్, మే 2 : గోనా, ధనోరా గ్రామాల్లో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు జహూర్ అహ్మద్, జీ నరేందర్‌యాదవ్, బాదర్, లింబాజీ, అనిల్, సంతోష్, సంజీవ్‌రెడ్డి, అఫ్రోజ్, దేరడ్డి శ్రీను, మహేందర్ పాల్గొన్నారు.

నేరడిగొండ, మే 2 : పీచర, నాగమల్యాల్, గోవింద్‌పూర్, మాట్‌లొద్ది, సావర్‌గాం గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్ ఆధ్వర్యంలో చేపట్టారు. వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు సురేందర్, కరణ్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, మదన్‌సింగ్, విశాల్‌కుమార్ పాల్గొన్నారు.

ఇచ్చోడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లోకేశ్వరంలో కూలీలకు కరపత్రాలు అందజేస్తున్న శ్యాంసుందర్

దస్తురాబాద్‌లో మండల ఇన్‌చార్జి భూక్యా జాను బాయి

తాంసి : పొన్నారిలో..


తాంసి మండలంలో..

భీంపూర్‌లోని గోన ధనోరా..

కుంటాలలో.. రమాదేవి

కుభీర్‌లో..

నేరడిగొండలోని మాట్‌లొద్దిలో..